శ్రీ సువర్చలా వల్లభ మారుతీ శతకము

ముదిగొండ సీతారామమ్మ

ప్రచురణ:

సరసభారతి

ఉయ్యూరు, కృష్ణాజిల్లా

శ్రీ సువర్చలా వల్లభ మారుతీ శతకము

Sri Suvarchalaa vallabha Maaruthee Satakam

by

Mudigonda Sitaramamma

First Edition: **Fubruary 5 2017**

Copies: 750

(C) **Author**

Price. Rs.**30/-**

Cover Design: **Kalasagar**

For Copies: **Gabbita Durga Prasad**
President, "Sarasabharathi"
H.No.2-405, Sivalayam Street,
Near Raja gari kota, Vuyyuru- 521 165
Krishna Dist. Phone:08676- 232797
Cell: 9989066375
e-mail: gabbita.prasad@gmail.com
sarasabharati.vuyyuru@gmail.com
http/sarasabharati.wordpress.com
http/suvarchalanjaneyaswamy.wordpress.com

Type Setting: **"Ramya Bharathi"** vja

Printed : **Rainbow Graphics,** vijayawada-2

శ్రీ సువర్చలాంజనేయస్వామి వారలకు

అంకితం

- గబ్బిట దుర్గాప్రసాద్

శ్రీ ఆంజనేయ హారతి

1. నిరాకార నిరంజనా నీకు హారతీ– ఆంజనేయ స్వామికి మనసు హారతీ – నిరాకార ..
పంచ భూతములను అయిదు ప్రమిదలుగాను చేసినాను –మించి పోయే గుణము తీసి వంచి వత్తి వేసినాను –నిరాకార
తామసమనే గుణము తీసి తరచి చమురు పోసినాను –దూషణ మనే గుణము తీసి దీపము వెలిగించినాను 'నిరాకార మాయ యనే తెరను తీసి మల్లె పూల పూజ చేసి – అహంకార మనే గుణము తీసి 'అక్షింతలు వేసినాను –నిరాకార
కామ క్రోధములను తీసి కైవత్తీ చేసినాను –ఈషణ మనే గుణము తీసి దక్షిణ గావించి నాను –నిరాకార
భక్తులా హృదయ వాస భవ్య హారతి – ఉయ్యూరు పుర నివాస పరమ హారతి
నిరాకార నిరంజనా నీకు హారతీ – ఆంజనేయ స్వామికి నా మనసు హారతి .

సంక్షిప్త శ్రీ సుందర కాండ

1. తతో గృధ్ర స్య వచనాత్ - సంపాతేర సుమాన్ బలీ
శత యోజన విస్తీర్ణం- పుప్లువే లవణార్ణవం.

2. తత్ర లంకౌ సమాసాద్య - పురీం రావణ పాలితాం
దదర్శ సీతాంధ్యాయంతీం-అశోక వనికాం గతం .

3. నివేదాయిత్వాభిజ్ఞాతం - ప్రవృత్తిం చ నివేద్యంచ
సమాశ్వాస్య చ వైదేహీం - మర్ద యామాస తోరణం.

4. పంచ సేనాగ్రగాన్ హత్వా - సప్త మంత్రి సుతానపి
శూర మక్షం చ నిష్పష్య - గ్రహణం సముపాగమత్.

5. అస్త్రే ణోన్ముక్తమాత్మానం -జ్ఞాత్వా పైతామహ ద్వరాత్
మర్షయన్ రాక్షసాన్ వీరో - మంత్రి ణస్తాన్ యదృచ్ఛయా.

6. తతో దగ్ధ్వా పురీ లంకాం-ఋతే సీతాంచ మైధిలీం
రామాయ ప్రియ మాఖ్యాతుం - పునరాయా న్మహా కపిః.

7. సో భి గమ్య మహాత్మానం - కృత్వా రామం ప్రదక్షిణం
న్య వేదయ దమేయాత్మా- దృష్టా సీతేతి తత్వతః

ముదిగొండ సీతారామమ్మ

శ్రీ సువర్చలాంజనేయ స్వామి దేవాలయం ఉయ్యూరు

ఆలయ పూర్వ చరిత్ర

కృష్ణాజిల్లా ఉయ్యూరులో రావిచెట్టు బజారులో వేంచేసి యున్న శ్రీ సువర్చలాంజనేయస్వామి దేవాలయానికి గబ్బిట వారి దేవాలయం అని పేరు సుమారు మూడు వందల ఏళ్ళక్రితం ఈ ఆలయాన్ని మా నాన్నగారు మృత్యుంజయ శాస్త్రి గారి మాతామహులు అంటే మా నాయనమ్మ నాగమ్మగారి తండ్రి గారు గుండు లక్ష్మీనరసింహావదానులుగారు స్వంత ఖర్చులతో నిర్మించి, ధూప దీప నైవేద్యాలకు ఏర్పాటు చేశారు. ఉత్సవమూర్తులను కూడా ఏర్పాటు చేసి ధ్వజ స్థంభ ప్రతిష్ట కూడా చేశారు. వైశాఖ బహుళ దశమి శ్రీ ఆంజనేయస్వామి జన్మదినం నాడు శ్రీ హనుమజ్జయంతిని, శ్రీ సువర్చలాజనేయ స్వామి వారల కల్యాణాన్ని వైభవంగా జరిపేవారు. కోరిన కోరికలు తీర్చే దైవంగా స్వామి సుప్రసిద్ధుడు. అందరికీ అండా దండా. ఆవరణలో ఈశాన్యాన ఎత్తైన కళ్యాణ మండపం ఉండేది. అర్చక స్వాములు స్వామి సేవ శ్రద్ధగా చేసేవారు. నరసింహావధానులు గారిమరణం తర్వాత దౌహిత్రులైన మా తండ్రిగారు ఆలయానికి వంశపాంపర్య ధర్మకర్తగా ఉండి కార్యక్రమాలన్నీ యధా విధిగా నిర్వహించేవారు. ఆలయం బాగా ముందుకు ఉండి, వెనక ఎక్కువ ఖాళీ ఉండటం వలన ఎక్కువ మందికి దర్శన భాగ్యం కలిగేదికాదు. జయంతి, కల్యాణం తప్పక జరిగేవి. ఈలోగా ముందున్న రోడ్డు ఎత్తు పెరగటం, ఆలయం లోతుగా ఉండటంతో వర్షాకాలంలో నీరంతా ఆలయం లోనే ఉండి చాలా ఇబ్బందిగా ఉండేది. 1961లో మా తండ్రి గారి నిర్యాణం తర్వాత నేను వంశ పారంపర్య ధర్మకర్తగా ఉంటున్నాను. ఆలయం శిధిలమై పోతోంది. ఇరుకై బాధగా ఉంది. ఎన్నోసార్లు మంచి ఆలయం నిర్మించాలని అనుకొన్నాము. మా ఒక్కరి వలన అయ్యేపని కాదు. అందరి సహకారం కోసం ప్రయత్నించాము. కాని స్వామి అనుగ్రహం కలగలేదు. నిత్య ధూప దీప నైవేద్యాలు యదాప్రకారంగా ఆలయం నిర్మించి నాటి నుండి ఏ లోపమూ లేకుండా యథాప్రకారంగాజరుగుతూనే ఉన్నాయి. స్వామిపై అచంచల విశ్వాసం భక్తులకు ఉండేది. బాలభక్తులు కూడా శ్రద్ధగా స్వామి సేవ చేసేవారు.

నూతన ఆలయ నిర్మాణం

రోడ్డుకు దక్షిణ భాగంలో పుల్లేరు కాలువపై వంతెన నిర్మించారు. అప్పుడు మా కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు, గ్రామస్తులకు బలీయమైన ఆలోచన కలిగి

స్వామి అనుగ్రహం తోడై ఒక కమిటీ ఏర్పడి ఆలయం నిర్మించాలని దృఢమైన సంకల్పం కలిగింది. వరుసగా సమావేశాలు నిర్వహించటం, చందాలు వసూలు చేసి రసీదులిచ్చి వచ్చిన ధనాన్ని బ్యాంకులో వేయటం చేశాము. దీనికి నాకు పూర్తి సహకారం అందించిన వారు స్వర్గీయ మండా వీరభద్రరావు, శ్రీ లంకా సంజీవరావు గార్లు. కాలికి బలపం కట్టుకొని మేం ముగ్గురం కలిసి తిరిగి మంచి సహకారాన్ని సంపాదించాం. స్వచ్ఛందంగా భక్తులు విరాళాలు ఇచ్చారు. పని ప్రారంభించటానికి తగిన ధనం చేకూరింది. శ్రీ కొల్లి సుబ్బారావుగారు నిర్మాణ పర్యవేక్షణ చేశారు. స్వస్తిశ్రీ చాంద్రమాన పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ట నవమీ గురువారం హస్తా నక్షత్రయుక్త కర్కాటక లగ్న పుష్కరాంశ యందు 23-6-1988 స్వామివారి ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం వైఖానస ఆగమ విధానంలో శ్రీ వేదాంతం రామాచార్యులవారి ఆధ్వర్యంలో నేనూ, నా భార్య శ్రీమతి ప్రభావతి దంపతులం శ్రీ స్వామివారి విగ్రహ ప్రతిష్ట చేశాము. ఆనాటి కె.సి.పి.ప్లాంట్ మేనేజర్ స్వర్గీయ శ్రీ ఇంజేటి జగన్నాధరావు గారు, శాసనసభ్యులు శ్రీ అన్నే బాబూరావు గారు ముఖ్యులుగా విచ్చేసి కార్యక్రమానికి ఘనత చేకూర్చారు. కె. సి.పి.వారి వదాన్యత, పరిసర గ్రామస్తుల దాతృత్వం, సహాయం మరువలేము. ఉయ్యూరులో ఊర, పువ్వాడ, వెంట్రప్రగడ, చోడవరపు, మండా మొదలైన కుటుంబాల వారు, వారూ వీరూ అనేమిటి అందరూ పెద్ద మనసుతో ఈ పవిత్ర భగవత్ కార్యక్రమానికి సహకరించి అండగా నిలిచారు. ఉత్సవ విగ్రహాలతో ఆలయం శోభించింది. ఉచితంగా కొందరు లారీలతో ఇసుక తోలితే, కొందరు సిమెంట్ బస్తాలు ఇచ్చారు. స్వామిపై ఉన్న అచంచల విశ్వాసమే మా అందరి చేత ఇంతటి బృహత్కార్యక్రమాన్ని చేయించింది. మాకుటుంబ సభ్యులు ధనంతో, సేవలతో సహకరించారు.

ధ్వజ స్తంభ ప్రతిష్ట

ధనలోపం వలన ధ్వజస్తంభం నిర్మించలేక పోయాం. అయినా ప్రతి ఏడాది శ్రీ హనుమజ్జయంతిని కల్యాణాన్ని పరమ వైభవంగా నిర్వహిస్తూ తరించాము. భక్తులు విపరీతంగా పెరిగారు. ధనుర్మాస కార్యక్రమాలు ప్రారంభించాము. మార్గశిర శుద్ధ త్రయోదశి నాడు శ్రీ హనుమద్ వ్రతం 3 రోజుల కార్యక్రమంగా నిష్టగా నిర్వహిస్తున్నాం. చిన ఒగిరాల వాస్తవ్యులు వదాన్యులు స్వర్గీయ శ్రీ పాలడుగు నాగేశ్వరదాసు గారు ధ్వజస్తంభాన్ని ప్రదానం చేశారు. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ ముఖ నామ సంవత్సర జ్యేష్ట బహుళ నవమి 13-6-1993 ఆదివారం ఉదయం 07-29 గం.లకు ఉత్తరాభాద్ర నక్షత్ర యుక్త మిధునలగ్న పుష్కరాంశయందు ఇత్తడి తొడుగుతో సహా ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువుగా జరిగింది. స్వర్గీయ శ్రీ దొడ్డా వెంకటరత్నం దంపతులు శ్రీ పరాశరం రామకృష్ణమాచార్యులు గారి ఆధ్వర్యంలో ధ్వజ

ప్రతిష్ట చేశారు. శ్రీ మండా వీరభద్రరావు శ్రీ లంకా సంజీవరావు గారల అవిశ్రాంత కృషి, అనుక్షణ పర్యవేక్షణ నాకు కొండంత బలం. వారి సేవలు చిరస్మరణీయాలు. మరెందరో వదాన్యుల సహకారం నాకు ఆత్మ బలాన్నిచ్చి కార్యక్రమం దిగ్విజయం చేయటానికి తోడ్పడింది.

నిత్యకల్యాణం పచ్చతోరణం

ఇప్పుడు నిత్యం వందలాది భక్తులు శ్రీ సువర్చలాంజనేయస్వామి వారలను దర్శించి, సేవించి, తరిస్తున్నారు. మంగళవారం, శనివారాలలో నాగవల్లీ (తమలపాకు) పూజ విశేషంగా జరుగుతుంది. ధనుర్మాసంలో నెలరోజులూ వేలాది భక్తులు ఆలయ ప్రదక్షిణం చేసి, తమ మనోభీష్టాన్ని స్వామికి నివేదించుకొని అభీష్టసిద్ధి పొందుతున్నారు. ప్రాతః కాలపూజ, తిరుప్పావై, శ్రీ సుందర కాండ, కులశేఖర్ ఆళ్వార్ వారి ముకుందమాల స్తోత్ర పారాయణలతో ఆలయం శోభాయమానంగా ఉంటోంది. స్వామిభక్తుల పాలిటి కొంగుబంగారం. భోగినాడు శాకంబరీపూజ శ్రీ సువర్చలాంజనేయ, శ్రీ గోదారంగ నాద స్వాములకు శాంతి కల్యాణం నిర్వహిస్తాం. ఇత్తడి ఒంటె వాహనంపై గ్రామోత్సవం నిర్వహిస్తాం. ప్రతి ఏడాది జనవరి 1 నూతన ఆంగ్ల సంవత్సరం నాడు ఉదయాన్నే స్వామివారికి లడ్డూలతో ప్రత్యేక పూజచేసి, ప్రసాదంగా భక్తులకు అందజేస్తాము. జనవరి 10న అరిసెలతో విశేష పూజ చేసి ప్రసాదంగా ఇస్తాము. స్వామికి గారెల దండ (వడమాల) సర్వ సాధారణ విషయమే. ఎప్పుడూ భక్తులు చేయించి వేయిస్తూనే ఉంటారు. స్వామికి అత్యంత ప్రీతికరమైన అప్పాలు ప్రతి మంగళవారం చేయిస్తాము. తులసిమాలలు, నిమ్మకాయ మాలలు, తెల్లజిల్లేడు వేర్లతో, జిల్లేడుపువ్వులతో, పుష్పహారాలతో స్వామి దేదీప్యమానంగా ఉంటాడు. భజనలు కోలాటాలు, హనుమాన్, లలితా, విష్ణు సహస్ర నామ పారాయణాలు, సామూహిక కుంకుమ, గంధ సిందూరం పూజ మా ఆలయం ప్రత్యేకత. స్వామి జన్మనక్షత్రం పూర్వాభాద్రా నక్షత్రంనాడు మన్యు సూక్తంతో అభిషేకం జరుగుతుంది. వైశాఖ బహుళ దశమినాడు శ్రీ హనుమ జ్జయంతిని మూడురోజుల కార్యక్రమంగా త్రయాహ్నికంగా నిర్వహిస్తాము. మొదటి రోజు గంధ సిందూరంతో, మల్లెపూలతో, రెండవరోజు మామిడి పండ్లతో, (రసం మామిడిపళ్ళు) మూడవరోజు శ్రీ హనుమత్ జయంతినాడు తమలపాకులతో ప్రత్యేక పూజ, స్వామివార్ల శాంతి కల్యాణం నిర్వహిస్తాం. అలాగే శ్రీ హనుమద్ వ్రతమూ మూడు రోజులు చేసి ఒక రోజు అరటిపండ్లతో మరో రోజు చామంతి మొదలైన పూలు, గంధ సిందూరంతో, వ్రతం నాడు తమలపాకులతో విశేష పూజ జరుపుతాము. ప్రతి ఏడాదీ శ్రీరామ నవమికి సీతారామ కల్యాణం, శ్రీకృష్ణాష్టమి వేడుకలు, శంకర జయంతి, కార్తీక దీపాలం కరణ మాఘమాసంలో ఉచిత సామూహిక సత్యనారాయణ వ్రతం, దసరా నవరాత్రులలో సాయంత్రం పూట ప్రత్యేక పూజ, అమ్మవారికి వివిధ అలంకారాలు, విజయదశమి

నాడు శమీ పూజ చేస్తాం. ఇలా ఆలయం నిత్యకళ్యాణం పచ్చతోరణంగా అభివృద్ధి చెందుతోంది. ధనుర్మాసంలో అపర వైకుంఠంలాగా, నవరాత్రులలో సకల శక్తి యుతుడు, ప్రదాత స్వామి శక్తిస్వరూపిణి అయిన శ్రీ లలితాపరమేశ్వరి కొలువైన అపరశక్తి క్షేత్రంగా కార్తీక మాసం అపర కైలాసంలా ఆలయం భాసిస్తుంది. స్వామి శివ, విష్ణు, శక్తి అంశ సంభూతుడు కదా. ఆలయంలో ఉగాదిఉదయం పంచాంగ శ్రవణం, సంక్రాంతి ఉదయం సంక్రాంతి పురుషుని స్వరూప స్వభావ వివరణ ఉంటాయి.

ప్రత్యేక కార్యక్రమ నిర్వహణ

2012లో ఆలయ నిర్మాణం జరిగి 20ఏళ్ళు అయిన సందర్భంగా 11 రోజుల ప్రత్యేక అకార్యక్రమం నిర్వహించాం. ప్రతి రోజు ఉదయం మన్యు సూక్తంతో స్వామివారలకు అభిషేకం, హోమం, సహస్ర నామార్చన, సాయంత్రం మళ్ళీ హోమం, శాంతి కల్యాణం నిర్వహించాం. భక్తుల స్పందన అపూర్వం. గీతామందిరం అర్చక స్వాములు శ్రీ స్వర్ణ నాగేశ్వరరావుగారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఏలూరు వేదపండితులు అత్యంత శ్రద్ధాసక్తులతో మహావైభవంగా మాతో నిర్వహింపజేశారు. మా దంపతులతో పాటు రోజూ ఒకరిద్దరు దంపతులు శాంతి కల్యాణంలో పాల్గొని మహద్భాగ్యంగా భావించారు. 2015లో 5 రోజులపాటు శ్రీ హనుమజ్జయంతిని ఉదయం హోమం పుష్ప యాగం, మామిడిపళ్ళ పూజ, నిత్య కల్యాణంతో నిర్వహించాం. జయంతి రోజున నేను రాసిన "దర్శనీయ ఆంజనేయ దేవాలయాలు" గ్రంథావిష్కరణ చేశాం. 2016 శ్రీ హనుమజ్జయంతిని నిత్యసాయం కల్యాణంతో 3 రోజులు చేశాం. సరసభారతి కార్యక్రమాలు ఎక్కువ భాగం ఆలయంలోనే నిర్వహిస్తాం. ఆలయంలో ఏ కార్యక్రమం తలపెట్టినా భక్తులు ఆసక్తిగా ముందుకువచ్చి, అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేసి జయప్రదం చేస్తారు. అర్చకస్వామి చి॥ వేదాంతం మురళీకృష్ణ బాధ్యతగా కార్యక్రమాలు భక్తులకు సంతృప్తి కలిగేట్లు నిర్వహిస్తాడు. ఈ ఏడాది ధనుర్మాసంలో జనవరి 10వ తేదీ మంగళవారం నాడు మొట్టమొదటి సారిగా ప్రాతఃకాల పూజలో నవనీతం (వెన్న)తోమూల విరాట్‌కు అభిషేకం నిర్వహించి, తరువాత సువర్చలాంజనేయ స్వాములకు అరిసెలతో ప్రత్యేక పూజ నిర్వహించాము.

శ్రీ సువర్చలాంజనేయ స్వామి శతక త్రయం

ఎంతో కాలంగా స్వామిపై శతకం రాయించాలని అనుకొంటున్నాము. ఇన్నాళ్ళకు, ఇన్నేళ్ళకు స్వామి అనుగ్రహం వలన ఒకేసారి మూడు శతకాలను రాయించే అవకాశం వచ్చింది. శ్రీ సువర్చలాంజనేయస్వామి వారలపై శ్రీ తుమ్మోజు రామలక్ష్మణాచార్యులు గారిచే "శ్రీ సువర్చలా సుందర వాయునందన శతకం", మధురకవయిత్రి శ్రీమతి ముదిగొండ సీతారావమ్మగారిచే "శ్రీసువర్చలా వల్లభశతకం" శ్రీ మంకు శ్రీను గారిచే "శ్రీ సువర్చలేశ్వర శతకం" రాయించి, సరసభారతి ప్రచురించి 5-2-17 ఆదివారం

మాఘ శుద్ధ నవమినాడు ఉదయం 8 గం.లకు ఆలయంలో సామూహిక పాలు పొంగింపు కార్యక్రమం, ఉదయం9 గం.లకు సామూహిక శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం నిర్వహించి ఉదయం 11.30 గం.కు పై శతక త్రయాన్ని స్వామి సమక్షంలో ఆవిష్కరించి శతకకర్తలైన పై "కవిత్రయం"కు సన్మానం నిర్వహిస్తున్నాం. ఈ త్రయంతో సరసభారతి ప్రచురణల సంఖ్య 25కు చేరిందని మనవి చేస్తున్నాము.

భక్తులందరూ శతక ముద్రణలో భాగస్వాములవ్వాలని మా అభిప్రాయం. అందుకని మొదటి శతకకం "శ్రీ సువర్చలా సుందర వాయునందన శతకం" ముద్రణకు 100 రూపాయలు, ఆపై విరాళం అందించిన భక్తుల పేర్లు, గోత్రం శతకంలో ప్రచురిస్తామని ముందుగానే తెలియజేశాము. భక్తులు ఎంతో ఉత్సాహంగా ముందుకు వచ్చి సహకరించి పేర్లు నమోదు చేసుకొన్నారు. వారందరికీ కృతజ్ఞతలు. గోత్రం తెలుపని వారికి, తెలియని వారికి స్వామిగోత్రం "కౌండిన్యస" గోత్రంగా పేర్కొన్నాం. సరస భారతి పైనా, స్వామి పైనా ఆసక్తి, భక్తీ ఉండి, అనేక కార్యక్రమాలలో సహకరించి, అడగకుండానే భారీ విరాళాలు ఇదివరకే అందజేసినవారు, పుస్తక ముద్రణకు తోడ్పడిన వారందరి గోత్రనామాలతో ఈ శతకంలో పేర్లు ఉండాలని భావించి వారందరినీ వారికి తెలియ జేయకుండానే చేర్చాము. వారంతా మా ఆత్మీయ భక్త బాంధవులే. రెండవ శతకం "శ్రీ సువర్చలా వల్లభ శతకం"కు శ్రీ గోవిందరాజు శ్రీనివాస్, శ్రీ వేణు మాధవ్ సోదరులు తమ తండ్రి గారు స్వర్గీయ గోవిందరాజు పరబ్రహ్మానందశర్మ గారి జ్ఞాపకార్థం స్పాన్సర్లుగా ఉండటానికి ముందుకు వచ్చారు. వారికి ధన్యవాదాలు. మూడవ "శ్రీ సువర్చలేశ్వర శతకం"ను ఆలయం తరపున ముద్రిస్తున్నాము. మూడు శతకాలను శ్రీ సువర్చలాంజ నేయ స్వామి వారికే అంకితమిస్తున్నాము. కోరినదే తడవుగా అంగీకరించి, అనుకొన్న సమయానికి, ఈ శతక త్రయాన్ని భక్తిభావ బంధురంగా రచించిన అనుకొన్న సమయానికి అందజేసిన పై కవి త్రయానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. వారి మాటలలోనే "స్వామి మా హృదయాలలో ప్రవేశించి మాతో రచింప జేశాడు"అని వారు వెలిబుచ్చిన అభిప్రాయం వారి భక్తికే కాక వినయానికి కూడా తార్కాణం. ఈ శతకాలకు మేము కోరిన విధంగా కవర్ పేజీలు డిజైన్ చేసిన ఆర్టిస్ట్ శ్రీ కళాసాగర్, డి.టి.పి.చేసి ముద్రింపజేసి అంద జేసిన శ్రీచలపాక ప్రకాష్ గార్లకు ధన్యవాదాలు. ఈ భక్తి సాహిత్య యజ్ఞంలో సహకరించిన వారందరికీ శ్రీ సువర్చలాంజనేయస్వామి వారల కరుణా కటాక్షం లభించాలని కోరుకొంటూ "ఎందరో మహాను భావులు అందరికీ వందనములు".

– గబ్బిట దుర్గాప్రసాద్

సరస భారతి, అధ్యక్షులు

మరియు శ్రీ సువర్చలాంజనేయస్వామి దేవాలయ ధర్మకర్త

శ్రీ సువర్చలావల్లభ మారుతీ శతకము

ప్రాయోజకులు

కీ.శే. గోవిందరాజు పరబ్రహ్మానందశర్మ గారి

జ్ఞాపకార్థం కుమారులు

శ్రీ గోవిందరాజు శ్రీనివాస్,

శ్రీ గోవిందరాజు వేణుమాధవ్